# మిల్ గేటు ప్రైజ్ స్కీము

## (మిల్లు రేట్లకే నూలు సరఫరా చేయు పథకము)

**ఈ పథకము జాతీయ చేనేత అభివృద్ధి కార్పోరేషన్ వారిచే అమలు చేయబడుచున్నది.**

**సంస్థ ప్రారంభం:** జాతీయ అభివృద్ధి కార్పోరేషన్ ఫిబ్రవరి 1983 న భారత ప్రభుత్వంలోని ప్రభుత్వరంగ సంస్థగా 1956లోని కంపెనీ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ చేయుట జరిగినది. జాతీయ సంస్థగా ఉంటూ చేనేత రంగాన్ని త్వరితంగా అభివృద్ధి పర్చుటకు కావలసిన అన్నిరకాల ముడి పదార్థములను చేనేత రంగానికి తక్కువ ధరలకు అందిస్తూ చేనేత రంగం సాంకేతికంగా అభివృద్ధి చెందుటకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందిస్తూ తద్వారా త్వరితగతిన వస్త్రాల ఉత్పాదనకు తోడ్పడుతున్నది.

**ఆశయం:** జాతీయ సంస్థగా ఉంటూ చేనేత రంగ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయ్యటం.

**ఉద్దేశ్యాలు:**

1) చేనేత రంగోన్నతి కొరకుగాను వివిధ రకాల నూలుని కొని, నిలువచేసి చేనేత కార్మికులకు అమ్మడం ద్వారా నూలు పంపకాలను నియంత్రించడం జరుగుతున్నది.
2) చేనేత రంగానికి కావలసిన ముడి సరుకులు, రంగులు, రసాయినాలను కొని నిలుగ చేసి వాటిని చేనేత రంగానికి సరఫరా చేయడం జరుగుతున్నది.
3) చేనేతతో వస్త్రాలను తయారు చేయించి మరియు చేనేత వస్త్రాలను కొని వాటిని నిలువచేసి, దేశియ, విదేశీయ మార్కెట్లలో అమ్మటానికి తగినంత సహాయం నేరుగా గానీ, వేరు సంస్థల ద్వారా గాని చేయుట.
4) చేనేత కార్మికులకు కావలసిన నూలు / పట్టు కొరకుగాను స్పిన్నింగ్ మిల్సుని / సిల్కు రీలింగ్ యూనిట్స్ ని నెలకొల్పుట మరియు నూలుని / పట్టుని సరఫరా చేయటానికి తగినంత ఆర్థిక మరియు వివిధ రకాల సహాయాన్ని స్టేట్ గవర్నమెంట్సుకి గాని, స్పిన్నింగ్ మిల్సుకి గాని, పట్టు రోలింగ్ యూనిట్స్ కి గాని అందించటం.

5) చేనేత రంగం ద్వారా ఉత్పత్తి చేసిన వస్త్రాలతో, రెడీమేడ్ బట్టలు మేడ్ అప్ చేయించి వాటి నాణ్యతను పెంచడానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని పెంచడానికి అవసరమైన సహకారాన్ని ఏ చట్టపరమైన సంస్థకుగాని, కంపెనీకి గాని, సహకార సంస్థలకు గాని, సంస్థలకుగాని, వ్యక్తులకుగాని అందచేయుట. ఏ విధమైన చేనేతకు సంబంధించిన పధకాన్ని అమలు చేయటానికి ఏ సంస్థకుగాని, ఆ సంస్థకు విదేశీ కంపెనీలతో కలిసి పనిచేస్తూ ఉన్నా (కొలాబరేషన్) తగినంత ఆర్థిక సహాయం చేయబడుతుంది.
6) వివిధ రాష్ట్రాల చేనేత వస్త్రాల తయారీ మరియు ప్రోసెసింగ్ పథకాలు తయారుచేయడం, నిర్వహించడం మరియు నియంత్రించడం.
7) భారత ప్రభుత్వం యొక్క పెట్టుబడి, ఋణాలు, సహాయం చేనేత అభివృద్ధి సంస్థలకు, చేనేత సహకార సంస్థలకు వివిధ రకాల సంస్థలకు మరియు ఎవరైతే చేనేతను అభివృద్ధి చేసే మార్గంలో ఉన్నారో వారికి అందజేయడానికి ఒక వారధిలాగ పనిచేస్తుంది.

**వాణిజ్యపరమైన పనులు:** నూలు సరఫరా చేయటం

చేనేత వస్త్రాల తయారీకి నూలు ఒక ముఖ్యమైన ముడి పదార్థం. సబబైన ధరలకు చేనేత సంఘాలకు అన్ని రకాల నాణ్యత కలిగిన నూలుని వారి అవసరాల కనుగుణంగా అందించుట. ఎన్.హెచ్.డి.సి. ఈ క్రింద ప్రొందపరచిన సేవలను అందించడానికి దేశమంతటా విస్తరించుకున్నది.

1) అనేక స్పిన్నింగ్ మిల్సు నుంచి నాణ్యత కలిగిన నూలుని చేనేత అవసరాలకి సరఫరా చేయడానికి కావలసిన సామర్థ్యం కలిగి ఉన్నది. ఈ స్పిన్నింగ్ మిల్లులలో కొన్ని జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలను కలిగి ఉన్నాయి.
2) గిరాకి / డిమాండు కనుగుణంగా అన్ని రకాల నూలు అంటే ప్రకృతి నుంచి వచ్చే కాటన్, సిల్కు, వూల్, మరియు సింథటిక్, అక్రలిక్, పాలిస్టర్ మరియు వాటి బ్లెండ్ల ని గిరాకికు అనుగుణంగా సరఫరా చేయటం.

3) నూలు యొక్క ధరలను రికార్డు రూపంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పదిలపరుస్తూ, మార్కెట్ లో ధరల కదలికలను గమనిస్తూ, వాటి యొక్క ట్రెండ్ ని విశదీకరించడం జరుగుతుంది.

4) ఎన్.హెచ్.డి.సి. భవిష్యత్ కార్యక్రమాలలో చేనేత ఎగుమతి చేసే సంస్థలతో సంబంధాలు ఏర్పరుచుకొని నూలుని కొని వారికి సరఫరా చేయడం ద్వారా నూలు యొక్క వ్యాపారం గణనీయంగా పెంచుకోవడం ఒకటి.

**మార్కెట్ లో కలుగ చేసుకునే పథకం (మార్కెట్ ఇంటర్ వెన్షన్)**

అన్ని రకాల నూలుని అర్హులైన చేనేత సంస్థలకు నిరవధికంగా సరఫరా చేసి చేనేతలో ఉన్న ఉద్యోగ అవకాశాలను వెలికి తీయటం కొరకు మార్కెట్ లో కలుగచేసుకొనే పథకం (మార్కెట్ ఇంటర్ వెన్షన్ స్కీమ్) ప్రవేశపెట్టడం జరిగినది.

1) మిల్ గేట్ ప్రైస్ స్కీమ్ (మిల్లు రేట్లకే నూలు సరఫరా చేయడం)

2) రెగ్యులర్ యార్న్ సప్లయి స్కీమ్ (రెగ్యులర్ నూలుని సరఫరా చేయడం)

**మిల్ గేట్ ప్రైస్ స్కీమ్:**

ఈ పథకం ద్వారా చేనేత రంగానికి కావలసిన నూలుని వారికి కావలసిన మిల్లు నుండి సరఫరా చేసి, నూలుని తీసుకొని రావడానికి అయిన రవాణా ఖర్చును భరించి, మిల్లుగేటు దగ్గర ఏ ధరలో నూలు దొరుకుతుందో ఆ ధరకి చేనేత రంగానికి అందించడం.

<u>నూలుని మిల్ గేట్ ధరలకే సరఫరా చేసే పథకము:</u>

**అమలు చేయు సంస్థ:** జాతీయ చేనేత అభివృద్ధి సంస్థ (ఎన్.హెచ్.డి.సి)

**ఈ పథకం లక్ష్యం:**

అర్హులైన చేనేత కార్మికులకు నూలుని మిల్ గేటు ధరలకే నిరంతరంగా సరఫరా చేసి, చేనేతలో ఎక్కువ మందికి పని కలిగించేలా చూడటం.

**<u>అర్హులైన సంస్థలు:</u>**

ఎ) అన్ని జాతీయ / రాష్ట్రీయ / రీజనల్ / ప్రాథమిక చేనేత సహకార సంస్థలు

బి) చేనేత అభివృద్ధి కేంద్రాలు

సి) చేనేత వస్త్రాల ఉత్పత్తిదారులు / ఎగుమతి చేయువారు / హెచ్.ఇ.పి.సి. లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న లేక వేరే ఇతర సంస్థల ఉత్పత్తిదారులు.

డి) అనుమతించిన అన్ని ఎగుమతి కేంద్రాలు / వ్యాపారం చేయు సంస్థలు / చేనేతల వస్త్రాల వ్యాపారం చేయు సంస్థలు.

ఇ) గుర్తించబడిన, అనుమతించబడిన చేనేత అసోసియషన్ లు.

ఎఫ్) సి.ఎ.పి.ఎ.అర్.టి. నార్మ్స్ అనుసారం ఉన్న ఎన్.జి.ఓ.లు.

జి) వేరే ఏదైనా ఏజన్సీకి అభివృద్ధి కమీషనర్ (చేనేత) భారత ప్రభుత్వం వారు గుర్తించబడినట్లయితే, ఈ పథకం ద్వారా లాభాలు:

ఏ) నూలుని చేనేత సంఘాలకి రవాణా చేయుటకు అయ్యే ఖర్చుని భరించుట

బి) అతి ఎక్కువ మాత్రంగా అర్హులైన సంస్థలకి నూలును చేరవేయుటకు అవు ఖర్చు భరించుట.

| ఏ విధమైన నూలు | చదునైన ప్రదేశాలు | పర్వతాలు దూర ప్రాంతాలు | నార్త్ ఈస్టరన్ రీజన్ |
|---|---|---|---|
| సిల్క్ జూట్ కాకుండా | 1.00% | 1.75% | 3.00% |
| సిల్క్ | 1.00% | 1.25% | 1.50% |
| జ్యూట్ | 7.00% | 8.00% | 8.50% |

ఏ సంస్థలకయితే నూలు డిపో ఇవ్వబడుతుందో వారికి 2.5% ఖర్చులకి ఇవ్వబడుతుంది.